విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 04, జూన్ 2025

ఇంటి నిర్మాణాలకు రూ.5 లక్షలు కేటాయించాలి : సీపీఐ

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్ / మహానంది : రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు ఇంటి స్థలాలిచ్చి ఇళ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించి సూపర్ 6 పథకాలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం గోస్పాడు మండల సమితి ఆధ్వర్యంలో గోస్పాడు మండల కార్యదర్శి జి.హరినాథ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలన్నారు. ఈ నెల 12వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటుందని, ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే వామపక్ష పార్టీలతో పాటు కలిసి వచ్చే అన్ని పార్టీలతో ఉద్యమిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం సెంటు, సెంటున్నర ఇంటి స్థలాలు 30 లక్షల మందికి ఇస్తామని చెప్పి ఎవరికీ ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్లో తీర్మానం చేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయకపోవడం దుర్మార్గమని సూపర్ సిక్స్ పథకాల హామీ ఏమైందని, తల్లికి వందనం పేరిట ప్రతి ఇంట్లో ఇద్దరు, ముగ్గురు ఉంటే అందరికి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు హామీ ఏమైందని నిలదీశారు. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయంటూ రేషన్ వాహనాలను నిలిపివేసి తిరిగి రేషన్ షాపుల్లోనే బియ్యం వేస్తున్నారని, రేషన్ కు బదులు డబ్బులు ఇవ్వడం మంచి పద్ధతి కాదని, తెలంగాణలో మాదిరి రాష్ట్రంలో కూడా రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇవ్వాలన్నారు. గోస్పాడు మండలంలో ఉన్నవాడికే ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఇంతవరకు ఎవరికి ఇంటి స్థలాలు కానీ, ఇల్లు కానీ ఇవ్వలేదన్నారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం అర్జీ పెట్టుకున్న వారికి ఇంటి స్థలాలు వచ్చే వరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష, సిపిఐ గోస్పాడు గ్రామ కార్యదర్శి నర్సింహులు, సహాయ కార్యదర్శి ఎస్ మౌలా పాల్గొన్నారు. మహానంది మండలంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా వక్రుద్దీన్, మండల కార్యదర్శి సామేలు, సిపిఐ నాయకులు బుక్కపురం. రాజా,సంజీవులు, మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు అబ్బీపురం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య,సిపిఐ నాయకులు, భాషా, నాగరాజు, దస్తగిరి, మహిళా నాయకురాలు. పార్వతమ్మ బేబీ హుస్సేన్ బి హసీనా, 100 మంది అర్జీదారులు పాల్గొన్నారు.

కంపుకొడుతోంది.., కాపాడండి మహాప్రభో..

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని భూమానగర్ కాలనీలో కేజీఎన్ పంక్షన్ హాల్ నుండి సమీపంలోని మురికి కాలువలో నీరు నిలిచి,చెత్త వ్యర్థ పదార్థాలతో కంపుకొడుతోందని -కాపాడండి మహాప్రభో అంటూ మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. లక్షలాది రూపాయలు వెచ్చించి సిమెంట్‌రోడ్డు, మురికి కాలువలు నిర్మించిన ఫలితం లేదని మురికినీరు నిలిచి దుర్గంధంగా మారిందని వాపోయారు. మురుగు నిల్వ ఉండటంతో దోమలు అధికమై రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు సమస్యపై సంబంధిత పంచాయతీ అధికారులకు వినతి పత్రంతో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి, మురుగు సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మహిళలు బలోపేతం చేయడమే లక్ష్యం..

విశాలాంధ్ర – వెలుగోడు : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం మని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణం లోని రెండవ సచివాలయము నందు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందని, మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ లన్నీ నెరవేరుస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి నాగరాజు, బీసీ కార్పొరేషన్ ట్రయినింగ్ సెంటర్ రాయలసీమ ట్రైనర్ మహేశ్వరీ, ఎంపిడిఓ మధుసూదన రెడ్డి, ఇఓఆర్డీ మురారి, కార్యదర్శి నరేంద్ర, ఎస్ఐ సురేష్, టీడీపీ నాయకులు అన్నారపు శేషి రెడ్డి, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం మిగతా మండల నాయకులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి ఆధ్వర్యంలో నేత్రదానం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : పట్టణం బొంతల వీధికి చెందిన మారెం శ్రీదేవి అనే అవివాహిత ఆమె మరణానంతరం ఆమె కోరిక మేరకు వారి అన్న మారెం రమేష్ బాబు నేత్రదానం చేయాలనే ఉద్దేశంతో ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణీంద్ర, చైర్మన్ విష్ణు గాయత్రికి తెలపడంతో వారు వెంటనే స్పందించి ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి గౌరవాధ్యక్షుడు బాపూజీ నాయక్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఐబ్యాంకు వారికి తెలియపరిచి నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణీంద్ర మాట్లాడుతూ మరణిం చిన తర్వాత వారి నేత్రాలు మట్టిలో కలిసిపోయే దాని కంటే నేత్రదానం చేయడం మంచిదన్నారు. దాదాపు ఇప్పటికే 65 మందికి పైగా అంధులకు చూపు వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భ్రమరాంబ, ప్రభాకర్, ఈ బ్లడ్ కోఆర్డినేటర్ కిషోర్, రమేష్ బాబు, అనిల్, సుధాకర్, సులోచన, ప్రదీప్, శైలజ, రెడ్ క్రాస్ టెక్నీషియన్స్ నాగన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

యోగా ఆరోగ్యానికి దివ్య ఔషధం

విశాలాంధ్ర – కోవెలకుంట్ల: పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ మంగళవారం నందు ఈ నెల 21 అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యోగా శిక్షణ ప్రాముఖ్యత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ గీతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దుకోవాలి, ఇందుకు ఉపకరించేదే విద్య, యోగ విద్య ఎంపీడీవో వర ప్రసాద్ రావు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం మూలం రోజుకి కొన్ని నిమిషాలు యోగానికి ఇవ్వండి, జీవితానికే కొత్త వెలుగు వస్తుంది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ గీత, ఎంపీడీవో వరప్రసాదరావు, హెల్త్ డిపార్ట్‌మెంట్ మునిస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

వన్య ప్రాణుల సంరక్షణలో భాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర – రుద్రవరం: అడవులు వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నంద్యాలఎఫ్ డిఓ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం నంద్యాల డిడి పిటి అనురాగ్ మీనాతో ఆయన మండల కేంద్రంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోని నర్సరీ ప్రదేశాన్ని సందర్శించి సిబ్బందికి నర్సరీలో మొక్కలు పెంపకం గురించి సవివరంగా సూచనలు చేశారు. నర్సరీలో అటవీ మొక్కలను పెంచడం వల్ల అడవుల సంరక్షణ జరిగి అటవీ విస్తీర్ణం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజి ఆఫీసర్ శ్రీపతి నాయుడు, డిఆర్ఓ ముర్తుజావలి, అహోబిలం సెక్షన్, రుద్రవరం సెక్షన్ సిబ్బంది. డివి పెంట సెక్షన్ అధికారి రామకృష్ణ, సెక్షన్ ఆఫీసర్ మాబుఖాన్ ఎఫ్ఎస్ఓ డాగ్ స్క్వాడ్ రుద్రవరం వేస్ట్ బీట్ అధికారి సురేంద్ర గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: పట్టణంలో వెన్నుపోటు దినోత్సవాన్ని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వైసీపీ మండల, పట్టణ అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, సయ్యద్ మీర్‌లు తెలిపారు. పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ కార్యాలయం నుండి గౌడ్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా ర్యాలీగా వెళతామనానంనరు. ప్రతి ఒక్కరు భారీ ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

జిల్లాలో ఆరు లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి ఆరు లక్షల మంది యోగాంధ్ర యాప్‌లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి అన్నారు. యోగాంధ్ర 2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలోజాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్‌లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం ఎనిమిది లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్‌లో నమోదు చేయాలన్నారు. గత నెల 31న శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహానందిలో 7న నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8న 75 ఏళ్లు పైబడిన వారిని యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జూన్ 16న జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-పాణ్యం: డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని నాణ్యత ప్రమాణాలు పాటించి రుచికరమైన భోజనం విద్యార్థులకు అందివ్వాలని ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యం అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఒకరోజు కుక్ కం హెల్పర్స్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో ఎండిఎం కుక్ కం హెల్పర్స్‌కు మధ్యాహ్న భోజన కార్యక్రమం పాఠశాల యందు ఏవిధంగా నిర్వహించాలనే అంశంపైన దిశా నిర్దేశాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎంఈఓ-2 సుబ్రమణ్యం, నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జెడ్పీహెచ్ఎస్ మద్దూరు హెడ్మాస్టర్ విజయలక్ష్మి, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ జిలానీ బాష, గ్రామపంచాయితీ ఈవో ఆనందరావు, అన్ని గ్రామాల పంచాయితీ సెక్రెటరీలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కుక్ కం హెల్పర్స్‌కి వంటల పోటీలు నిర్వహించారు. సోమవారం నుండి శనివారము వరకు వండే వంటలను మెనూ ప్రకారము వండడము జరిగినది. కుక్ కం హెల్పర్స్‌కి ప్రోత్సాహక బహుమతులను ఎంపిడిఓ అందచేయడము జరిగినది.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని గోవింద పల్లె, చెన్నూరు గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లి శాస్త్రవేత్త బాలరాజు స్థానిక వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త బాలరాజ్ మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం, ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదును, విత్తన శుద్ధి ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో యాగంటి పల్లె ఐఐఎం ఆర్.శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, డిడిఏ చెన్నయ్య, జిల్లా వనరుల శాఖ ఏవో ప్రభావతమ్మ, ఉద్యాన శాఖ అధికారి దివ్య ఆత్మ ఏటీఎం హరిబాబు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామ సమీపంలో నాపరాళ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటంతో పలుకూరు గ్రామానికి చెందిన శివారెడ్డి (55) మృతి చెందడం జరిగింది. నందవరం గ్రామానికి చెందిన రసూల్‌కు కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు.. పలుకూరు గ్రామం నుండి నంద్యాలకు నాపరాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. రామతీర్థం గ్రామానికి చెందిన డ్రైవర్ పరార్‌లో ఉన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యమే ఇందుకు కారణం. మృతునికి భార్య నారాయణమ్మ, ఇద్దరూ కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పంచనామ నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు

విశాలాంధ్ర – చాగలమర్రి: గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, మురికి కాలురలు, కల్వర్ట్‌ల నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని జిల్లా క్వాలిటీ కంట్రోల్ డీఈ మోహన రావు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని డి.వనిపెంట, కొత్తపల్లె, గొడెగనూరు గ్రామాలలో చేపట్టిన సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, కల్వర్ట్ నిర్మాణపనులలో నాణ్యతను పరిశీలించారు. డి.వనిపెంట గ్రామంలో రూ.15 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులు, రూ.40 లక్షలతో చేపట్టిన సచివాలయ భవనాన్ని కొత్తపల్లెలో రూ.15 లక్షలతో, గొడెగనూరులో రూ.15 లక్షలతో నిర్మించిన రహదారులు, మురికి కాలువలు, తదితర అభివృద్ధి పనులలో నాణ్యతను పరిశీలించారు. ఆయన వెంట ఏఈలు నాగ లక్ష్మయ్య, కొండారెడ్డి, సచివాలయాల ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. 489 గ్రామ పంచాయతీల్లో ప్రతి గ్రామ పంచాయతీలో 200 నుండి 250 మొక్కల చొప్పున లక్ష మొక్కలను నాటాలన్నారు. ఐదు మున్సిపాలిటీల పరిధిల్లో 30వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలకు 30 మొక్కల చొప్పున 1300 ప్రభుత్వ పాఠశాలల్లో 39 వేల మొక్కలను నాటేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర అనుబంధ రంగాల్లో కెనాల్ బండ్స్, పొలాల గట్ల మీద మొక్కలు పెంచేలా చూడాలన్నారు. కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో 10 వేల మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే పరిధిలో ఉన్న వసతి గృహాల్లో 5 వేల మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల ఆవరణలలో 75 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆరోగ్య వేదిక వద్ద యోగా డే కార్యక్రమాలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని అహోబిల ప్రైమ్ రోటరీ ఆరోగ్య వేదిక వద్ద మంగళవారం యోగా డే కార్యక్రమాలను నిర్వహించారు. రోటరీ ఆరోగ్యం వేదిక వ్యవస్థాప కులు డాక్టర్ సి.రామ్ గోపాల్ రెడ్డి, విశ్రాంత జిల్లా జడ్జి శివనాగిండ్డి ఆధ్వర్యంలో యోగా, ప్రాణాయామం కార్యక్రమాలను నిర్వహించారు. ఆరోగ్య వేదిక వ్యవస్థాపకులు డా. రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నా యన్నారు. ఈ నెల 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో రక్షణ లేదు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర – చాగలమర్రి : కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలకు, చిన్నారులకు రక్షణ లేకుండా పోయిందని, గత వైసీపీ ప్రభుత్వంలో దిశ చట్టాన్ని తీసుకొచ్చి మహిళలకు, చిన్నారులకు ఎంతో రక్షణగా ఉండేదని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, పార్ల మెంట్ పరిశీలకురాలు కల్పలతా రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని తోడేండ్లపల్లె గ్రామంలో బాధిత కుటుంబాన్ని వైసీపీ జిల్లా నాయకులతో కలసి పరామర్శించి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి రూ.2లక్షల చెక్కును అందజేశారు. వారు మాట్లాడుతూ గత నెల 23 న కడప జిల్లా జమ్మల మడుగు నియోజకవర్గంలో జరిగిన దుర్ఘటన చాలా బాధకరమన్నారు. ఈ ఘటనకు కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని తెలియజేసారు. బాధిత కుటుంబానికి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, పార్టీ అండగా ఉంటుందని హామి ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో బాలలు, మహిళలకు రక్షణ కోసం దిశ చట్టాన్ని తెచ్చిఎలాంటి ఘటనలు జరగకుండా ఎంతో రక్షణగా ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం ఆ చట్టాన్ని తీసేసారన్నారు. మహిళలు, పిల్లలు బయటికి రావాలంటే ప్రస్తుతం జంకే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కుటుంబానికి జరిగిన అన్యాయానికి నిందితుడికి జైలులో ఉండగానే శిక్ష పడితే తగు న్యాయం జరిగినట్లు అవుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా,

మాజీ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పాచక్రపాణిరెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, ఎంపీపీలు వీరభద్రుడు, గజ్జల రాఘవేంద్రారెడ్డి, సర్పంచ్ గోవిందయ్య,వైసీపీ నాయకులు రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్, చక్రం బీడీ షబ్బీర్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల ఆర్థిక దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర – బేతంచర్ల : పట్టణంలో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాన్నా ఉదయ్ మాట్లాడుతూ కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా నిర్ణయించిందే ఫీజు అని లక్షల రూపాయలను తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి యూనిఫామ్ బుక్స్ షూ టై బెల్టులను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు ఏళ్లకృష్ణ, మధు, సాయితేజ, శివ రాజవంశీ, భాస్కర్, ఫరూక్, మహేష్, విజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక వికాసం

విశాలాంధ్ర – శిరివెళ్ల : నిత్య జీవితంలో ప్రతి రోజూ యోగా సాధనకు సమయం కేటాయించు కొని ఆసనాలు చేయడం వల్ల శారీరిక మానసిక వికాసం సిద్ధిస్తుందని శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్వినీ కుమార్ తెలియజేశారు. మండల కేంద్రంలోని 1వ సచివాలయ సమావేశ భవనంలో యోగాంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నదని. భారత దేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచీ మన పూర్వీకులు యోగ అభ్యసిస్తూ వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న యోగాను రోజు వారీ దిన చర్యల్లో ఒక భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నిత్యజీవితంలో ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు రకరకాల యోగాసనాలున్నాయని సూచించారు.

వారికి ఇంటి వద్దకే సరుకుల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పట్టణం 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అధ్వర్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్ ఆదేశాలతో మంగళవారం వైఎస్ఆర్ నగర్, నందమూరి నగర్ నందు గల చౌక ధరల దుకాణాల ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బుగ్గరాముడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చక్కని పరిపాలన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. తాటికొండ మహేష్ బాబు, మల్లాపురం చిన్న రాముడు, రత్నంశెట్టి, రమణ, ధనుజయుడు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణ మన బాధ్యత

విశాలాంధ్ర – చాగలమర్రి : మలేరియా నివారణ మన అందరి బాధ్యత అని వైద్యులు అంజలి తెలియజేసారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు అంజలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే దోమలను నివారించవచ్చన్నారు. అనంతరం పిహెచ్‌సిలో ఆశా డే సందర్భంగా ఆశాలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రమణమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

విశాలాంధ్ర – వెలుగోడు: నిరుపేదలకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పనూరు గ్రామం నందు నియోజకవర్గానికి చెందిన 24 మంది బాధితులకు వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన నిధులను రూ.16,45,960 విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి చికిత్స కోసం, అనంతర సహాయం కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – ఓర్వకల్లు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మంగళవారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21న నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో జిల్లాలో 10 లక్షల మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అందర్నీ యోగాలో భాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, యోగా గురువులు ముని స్వామి, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్ ప్రకారం దాదాపు గంటసేపు యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు పొదుపు ఐక్య సంఘం అధినేత విజయ భారతి, ఓర్వకల్లుఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సాగర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి యోగాభ్యాసకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగు నీటి సరఫరా అంశంపై ఆర్డీవోలు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్‌లు, ఈవోఆర్డీలు తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ల ను అడిగి తెలుసుకున్నారు. పత్తికొండ డివిజన్‌కి సంబంధించి ఆస్పరి మండలం జోహరాపురం గ్రామంలో ప్రజలు మురు గు నీరు ఉపయోగిస్తున్నారనే ప్రతికూల వార్త వచ్చి చాలా రోజులు అయిందని, ఆ గ్రామాన్ని సందర్శించి వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ, డిపిఓ లను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ డివిజన్‌లో ఈ విధంగా హ్యాబిటేషన్లు ఉన్నాయి, సిపిడబ్ల్యుఎస్ స్కీమ్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయి, అవి ఎక్కడ పని చేస్తున్నాయి, ఎక్కడ పని చేయడం లేదు, ఎస్ఎస్ ట్యాంక్‌ల ద్వారా ఎంతవరకు నీరు వచ్చే అవకాశం ఉంది, హ్యాండ్ పంప్‌లు ఎన్ని పని చేస్తున్నాయనే వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఇదే విధంగానే సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకుని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిడబ్ల్యుఎస్ స్కీమ్‌కి సంబంధించిన రిపేర్‌లు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలపై ఎంపిడిఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈలతో కలెక్టర్ సమీక్షిస్తూ సమస్యలు పరిష్కరించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగేశ్వరరావు, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అన్ని మండలాలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై, గోడలపై, పోస్టర్లు, బ్యానర్లు అతికించినా, రాతలు రాసినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని నగర పాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మరోసారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. ప్రధాన కూడళ్లపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, ప్రైవేట్ సంస్థల, సినిమా పోస్టర్లు అతికించడం, రాతలు రాయడం కారణంగా లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పాడు అవుతుందని, రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి, నగర సుందరీ కరణకు పాడు చేస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సిఆర్‌నెం. 78 ప్రకారం భారీ జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేషన్ పంపిణీలో రాష్ట్రంలో ప్రథమస్థానం

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: రేషన్ సరుకుల పంపిణీలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. జూన్ రెండో తేదీ నాటికి ఎఫ్‌పి షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసి రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఎండియూ రేషన్ వాహనాల ద్వారా ఏప్రిల్ నెలలో రెండో తేదీ నాటికి 1,10,574 మందికి, మే నెలలో రెండో తేదీ నాటికి 1,29,218 కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయగా, ఈ నెలలో రేషన్ షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈ నెలలో రెట్టింపు కార్డుదారులకు ఎఫ్‌పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.

తైక్వాండో క్రీడాకారులకు బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: అతిగా స్మార్ట్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాల నుంచి పిల్లలను దూరం చేయాలంటే క్రీడలు మంచి మార్గమని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో సీనియర్ తైక్వాండో శిక్షకుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆయన తన సొంత ఖర్చులతో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు స్మార్ట్‌ఫోన్లను అతిగా వినియోగిస్తున్నారని, దీర్ఘకాలిక వ్యాధులు అధికం అవుతు న్నాయని చెప్పారు. వాటి నుండి విముక్తి కలిగించాలంటే పిల్లలను చిన్నతనం నుంచి క్రీడల్లో పాల్గొనేలా చేయాలని ఆయన సూచించారు. క్రీడాకారులు ఆరోగ్యం కోసం పండ్లను తీసుకోవాలని, నీటిని ఎక్కడ పడితే అక్కడ తాగకుండా పరిశుభ్రమైన నీటిని తాగాలని చెప్పారు.

ఓహెచ్ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- గోనెగండ్ల: మండల కేంద్రంలో త్రాగునీటి పథకం కింద ఓహెచ్ ఆర్ ట్యాంక్, 90వేల లీటర్ల నీటి ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గోనెగండ్ల లో రూ.2.50 కోట్లతో నిర్మించిన మూడు రక్షిత మంచి నీటి ట్యాంకులతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.19 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన కొత్త పైపులైన్లు, ట్యాంకుల నిర్మాణం, ఇంటింటా కుళాయిలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. అలువాల ఎస్ఎస్ ట్యాంక్ నుండి చిన్న మర్రివీడు గ్రామానికి రూ.15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన తాగునీటి పైప్ లైన్‌కు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ పనులను ప్రారంభించక పోవడంతో నిధులు వెనక్కి వెళ్లి పోయాయని, గుర్తు చేశారు. తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో మణి మంజరి, వెలుగు ఏసీ రాఘవేంద్ర, ఏపీఎం హేమలత, సీఐ విజయ్ కుమార్, పీఆర్ ఏఈ శంకర్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఈవోఆర్డి అనంతసేనా, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, సర్పంచ్ పూజారి హైమవతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర- గోనెగండ్ల: అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు మద్దిలేటి నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, సిపిఐ మండల సహా కార్యదర్శి పూజారి ముని స్వామి, రైతు సంఘం నాయకులు బేతాళ బాష, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, 2 సెంట్లు, స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాలిక్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చెయ్యండి

విశాలాంధ్ర – హొళగుంద : ధనాపురం నుండి వయా హెబ్బటం, హెరాలాగుంద రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని ఆదోని ఆసుపత్రి సలహా కమిటీ మాజీ సభ్యుడు నసిరుద్దీన్ పటేల్ డిమాండ్ చేశారు. రోడ్డు గుంతల మయంగా, అధ్వానంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆరోపించారు. ప్రధానంగా ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గా దర్శనం కోసం వచ్చి భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అన్నారు. భక్తులు కుటుంబ సమేతంగా నానా అవస్థలు పడుతూ వాహనాలు ప్రయాణిస్తూ దర్గాలకు చేరుకొని దర్శనం పొందుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి వేసి ప్రజల రాకపోకలకు మంచి చేశామని చెప్తుంటే ఈ రోడ్డు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖామంత్రి ఉన్నప్పటికీ రోడ్డు మరవద్దు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉన్నదన్నారు. రోడ్డు అద్వానంగా ఉండడంవల్ల వాహనాలు దెబ్బతింటు న్నాయని ప్రజల రాకపోకలకు అడ్డంకిగా మారిందని అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బీ అధికారులు శ్రద్ధ వహించి వెంటనే రోడ్డు మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గుండెపోటుతో మహిళ మృతి

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో గుండెపోటుతో మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోగోలు గ్రామానికి చెందిన గొల్ల అయ్యమ్మ (60), భర్త పేరు గొల్ల అయ్య స్వామి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు సోమవారం రాత్రి కొంచెం గుండె నొప్పి ఉందని కుటుంబ సభ్యులకు తెలిపిందని సమాచారం, మంగళవారం ఉదయం వెల్దుర్తి స్థానిక పాత బస్టాండ్లో కర్నూల్ హాస్పిటల్కు బస్సు కోసం వేచి ఉన్న గొల్ల అయ్యమ్మ హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిసింది. స్థానిక వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా డాక్టర్లు చనిపోయినట్లు నిర్ధారించారు.

అనుమతిలేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండలంలోఅనుమతి లేని అక్రమ లే అవుట్ల పై "కుడా" అధికారులు చర్యలు తీసుకోవాలి,జాతీయ రహదారి కి ఇరువైపుల రియల్ ఎస్టేట్ దందా నిర్వహిస్తున్నారని సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు సూదేపల్లె గ్రామం నుండి అల్లు గుండు గ్రామం వరకు జాతీయ రహదారి ఏర్పడటంతో భూ కబ్జా దారులు రోడ్డు కి ఇరువైపులా అనుమతులు లేకుండా అక్రమ లేఔట్లు వేసి ప్లాట్లు తో క్రయ విక్రయాలు చేస్తున్నారని, పట్టించుకోవాల్సిన రెవెన్యూ, పంచాయతీ, కుడా అధికారులు నిమ్మకు నిరీతినట్లు వ్యవహరిస్తున్నారని, తక్షణమే రోడ్డు ఇరువైపులా వేసిన అక్రమ వెంచర్లను తొలగించాలని వారిపై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలని, ముఖ్యంగా పంచాయితి తీర్మానం లేకుండా సూదేపల్లి, మంగంపల్లి, మదర్ పురం, రామాలకోట రోడ్డు, వైపున చెరుకులపాటురోడ్డు, వైపున కోడుమూరు రోడ్డు వైపున వెంచర్లను పరిశీలించిన సిపిఐ బృందం అక్రమంగావెలిసిన వెంచర్ల్ తొలగించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమాదులు, ఎస్‌హెచ్ ఎర్రగుడి నాయకులు గిడ్డయ్య, వి.శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ యాజమాన్యాలపై ఫిర్యాదులందుతున్నాయి

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయింపు విషయంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ యాజమాన్యాలపై ఫిర్యాదులందుతున్నాయని డీఈవో ఎస్.సామెల్ పాల్ ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. నిబంధనలు పాటించమని అనేక పర్యాయాలు యాజమాన్యాలను ఆదేశించామని, అయితే సీట్ల కేటాయింపులో నిర్లక్ష్యం ప్రదర్శించరాదన్నారు. ఇలాగే కొనసాగితే పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సీట్ల కేటాయింపులో జాప్యం చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించడమైనది. ఆదేశాలు తక్షణమే అమలు చేయాలని సూచించారు.

రైతు బరోసా రథం కొనసాగించాలి

విశాలాంధ్ర – కర్నూలు : రైతులకు పంటలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బరోసా రథం కొనసాగించాలని రైతు సంఘం నాయకులు కోరారు. మంగళవారం జేడీఏ వరలక్ష్మీకి ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాధం, జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంఅ వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులు పంటలు పండిస్తూ వివిధ రకాల విత్తనాలతో, మందులతో, ప్రకృతి వైపరిత్యాలతో సతమతమవుతున్నారన్నారు. ఇలాంటి విషయాలలో ప్రభుత్వం వారు వ్యవసాయ శాఖ వారు రాష్ట్రం లోని ప్రజలకు అవగాహన కల్పించడానికి రైతు భరోసా రథంను ఏర్పాటు చేశారు. ఆ బస్సు ఉమ్మడి జిల్లాకు వచ్చి సుమారు సంవత్సరం పాటు అయిందిని ఈ బస్సు రైతుల దగ్గరికి తీసుకెళ్లి, ఈ బస్సు ద్వారా విత్తన శుద్ధి, విత్తనం విత్తుకోవడం, మందులు వాడుకోడంలో, మెలకువలు, వివిధ రకాల వాణిజ్య పంటలకు గురించి అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న టేకూరు చిదంబరం, రుక్మాన్ పాల్గొన్నారు.

బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర – దేవనకొండ : ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ వారి కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాద్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్నేళ్ల నుంచి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బాసటగా, చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వ డిఎన్‌టి వసతి గృహం ఉండేదని అన్నారు. ఈ వసతి గృహంలో వందలాదిమంది విద్యార్థులు లబ్ధి పొంది నేడు ఉన్నతమైన స్థాయిలో ఉండడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో వసతిగృహం లేనందువల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. దీంతో మండలంలో విద్యా ప్రమాణ స్థాయిలు తీవ్రంగా దిగజారిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్న సంక్షేమ శాఖ అధికారులు స్పందిం చాలన్నారు. ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, భరత్, ఈశ్వర్, అనిల్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు నరేష్ ఉన్నారు.

టీడీపీ, వైసీపీ శ్రేణులు మధ్య తోపుసలాట

విశాలాంధ్ర- మంత్రాలయం: నియోజక వర్గంలోని కోసిగి మండలంలో టీడీపీ, వైసీపీ శ్రేణులు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. టిడిపి నాయకుడు తాయన్న కుమారుడి పెళ్లి ఊరేగింపులో భాగంగా రాత్రి ఊరేగింపు చేస్తుండగా టీడీపీ వారు పాటలు పెట్టారు. దీంతో వైసిపి శ్రేణులు పలువురిని ఇబ్బంది పెట్టి, గాయపరచడంతోపాటు మహిళల అభరణాలు లాక్కొన్నారని, బాధిత మహిళల ఫిర్యాదు మేరకు 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హనుమంత రెడ్డి తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

వైసీపీ నాయకుల అక్రమ కలెక్షన్లు కనిపించడం లేదా..

విశాలాంధ్ర – నందవరం: వైసీపీ 5 ఏళ్ల పాలనలో వైసీపీ నాయకులు ఎంతమందికి అక్రమ కలెక్షన్లు ఇచ్చారో కనిపించడం లేదా అని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జులు కాశీంవలి, ధర్మపురం గోపాల్ అన్నారు. బుధవారం వారు నాగలదిన్నె ఎత్తిపోతల పథకం సందర్శించి, మాట్లాడుతూ కొన్ని పత్రికలలో అక్రమ కనెక్షన్లు వేసుకున్నారని రాయడం జరిగిందని, అయితే తమ పార్టీ నాయకులు ఎక్కడ అక్రమ కనెక్షన్లు ఇవ్వలేదని, కొంతమంది రైతులు స్వతహాగా పైపు లైన్లు వేసుకోవడం జరిగిందన్నారు. విషయం తెలిసిన వెంటనే నాగలదిన్నె ఎత్తిపోతల పథకముకు వేసిన కనెక్షనన్లు పూర్తిగా తొలగించడం జరిగిందని, అది తెలుసుకోకుండా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే, టిడిపి నాయకులుపై అసత్య ఆరోపణ చేయడం సిగ్గుచేటన్నారు. ఇష్టానుసారంగా వైసీపీ నాయకులు 70 ఎకరాలకు అక్రమంగా కలెక్షన్లు ఇచ్చారన్నారు. ఎల్లప్పుడు మా ఎమ్మెల్యే రైతుల పక్షాన ఉంటారని, రైతులకు అన్యాయం క్షమించరని, ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకుంటే మంచిదని, లేదంటే మీరు ఇచ్చిన అక్రమ కలెక్షన్లపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు ఈరన్న, బ్రహ్మానంద రెడ్డి, సుధీర్, అది శేషు, సత్య రెడ్డి, సామెల్, కిషోర్, జనసేన మండలా ధ్యక్షుడు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

గాలిపంపుకు చుట్టూ ఫెన్సింగ్ : అక్రమంగా కనెక్షన్ తీసుకొనే ప్రయత్నించిన చేసిన రైతుల పైపు లైన్, గాలిపంపుకు మధ్య సిమెంటు ఫెన్సింగ్ చేయించడం జరిందని, ఎప్పటికి అక్రమంగా కనెక్షన్ తీసుకోకుండా తగిని చర్యలు తీసుకున్నామని నాగలదిన్నె ఎత్తిపోతల పథకం ఇన్చార్జ్ బోటు వీరేష్ తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో ఎక్కడపడితే అక్కడ పైపులకు రంధ్రాలు పెట్టి పైపులను నాశనం చేశారని, వాటిని రిపేర్ చేయించుకుంటూ వస్తున్నామన్నారు.

రేపు ఆదోని కూరగాయల మార్కెట్ వేలం

విశాలాంధ్ర – ఆదోని: ఆదోని పురపాలక సంఘం పరిధిలోని ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్లో వేలం పాటలు ఈనెల 5వ తేదీన అనగా గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్లో సుంకం వసూలు చేసేందుకు గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ భవనంలో బహిరంగంగా వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని, వేలంపాటల్లో పాల్గొనే గుత్తేదారులు పురపాలక సంఘం నిబంధనలకు అనుగుణంగా నడుచుకొని ధరావత్తులు చెల్లించి వేలం పాటల్లో ఆసక్తిగల గుత్తేదారులు పాల్గొనవచ్చని సూచించారు. వేలం పాటలో పాల్గొన్నదలిచిన గుత్తేదారులు పురపాలక సంఘంలో రెవెన్యూ అధికారిని కలిసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునీ తెలిపారు. మార్చి 28వ తేదీన నిర్వహించిన బహిరంగ వేలం పాటల్లో పాటదారులు హాజరు కాకపోవడంతో వేలాలను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

తెనాలిలో జరిగిన ఘటనలో సీఐలను తొలగించాలి

విశాలాంధ్ర–ఆస్పరి: శాంతి భద్రతలను కాపాడవలసిన పోలీసులే చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దారుణంగా ప్రవర్తిస్తున్న సిఐలను తక్షణమే విధులు నుండి తొలగించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓల్డ్ ఎస్సీ కాలనీలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెనాలిలో జరిగిన రెండు ఘటనలకు పోలీసులే బాధ్యత వహించాలన్నారు. పోలీసులు మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెనాలి లోయువకులను దారుణంగా కొట్టిన సంఘటనలో కారకులైన ఇద్దరు సీఐలను తొలగించాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు సంఘం ఆలూరు తాలూకా కన్వీనర్ భరత్ వీరేష్, బంగారు, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

ADONI MUNICIPALITY

e-Procurement Short Tender Notice

Roc.No.10/2025-26-E1 **Dated: 02-06-2025.**

Invites Tender Notice under General Funds 2025-26

Down loading Start date and Time : 04-06-2025 @ 10.00 AM
Down loading End date and Time : 09-06-2025 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in** or Cell No.98499 05859

Commissioner
Adoni Municipality

వెండి కిరీటం విరాళం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో వెలసిన శ్రీ సుంకులా పరమేశ్వరి అమ్మవారికి 238 గ్రాముల వెండి కిరటాన్ని భక్తులు విరాళాలు అందజేశారు. మంగళవారం క్రిష్ణగిరి మండలం సంగాల గ్రామానికి చెందిన భక్తుడు నెల్లూరు కురువ సుంకన్న ఆలయ సిబ్బంది కేశవుకు వెండి కెరటం అందజేసి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు భక్తుని కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు చేయించి అభిషేకం చేయించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ అమ్మవారి మొక్కుల్లో భాగంగా వెండి కిరటం విరాళంగా అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే నాగపురం సుంకలా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక విత్తు

విశాలాంధ్ర – రుద్రవరం: ఆధునిక పరిజ్ఞానంలో నేడు అనేక రంగాలు ఎంతో అభివృద్ధి చెందడం మనం చూస్తున్నాం. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో కూడా రైతులు ఆధునిక పరిజ్ఞానం వైపు చూస్తూ ముందుకెళ్లడం జరుగుతుంది. ఇప్పటికే వ్యవసాయంలో రైతులు యంత్రాల సహాయంతో వ్యవసాయం చేస్తున్నారు. శ్రమ తక్కువతో పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు ఇవాళ మొక్కజొన్న పంటలో రైతులు యంత్రాల సహాయంతో విత్తనాలను నాటుతున్నారు. మండలంలోని అప్పనపల్లి గ్రామంలో ఎంతోమంది రైతులు ఆధునిక యంత్రంతో మొక్కజొన్న విత్తనాలను నాటారు. గ్రామంలో ఇప్పటికే దాదాపు 25 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలను నాటారు. వ్యవసాయంలో సీడర్ అనే యంత్రంలో మొక్కజొన్న విత్తనాలను పోసి ఒకే ఒక వ్యక్తి కూలీల సహాయం లేకుండానే విత్తడం జరుగుతుంది. ఈ యంత్రానికి వెయ్యి రూపాయలు బాడుగను చెల్లించి రోజుకు రెండు ఎకరాలలో విత్తనాలను సాల్ల వెంట చక్కగా నాటుతున్నారు. ఒక ఎకరాకు మనుషులతో నాలుగు ప్యాకెట్ల విత్తనాలను నాటాల్సి ఉండగా మిషన్ సహాయంతో ఒక ఎకరాకు కేవలం రెండు ప్యాకెట్లు పైగా మాత్రమే వాడుతున్నారు. యంత్రం సహాయంతో అయితే విత్తు చక్కగా ఉంటుంది. మనుషులతో విత్తనాలను నాటితే నాసిరకంగాను, దిగుబడి తక్కువగా ఉంటుందని అదే యంత్రంతో విత్తనాలను నాటుకుంటే పంటలో దిగుబడి కూడా పెరుగుతుందని రైతులు తెలుపుతున్నారు.

యంత్రంతో నాటడం మాకు ఎంతో లాభసాటి – వెంకటసుబ్బయ్య, అప్పనపల్లి గ్రామ రైతు : మొక్కజొన్న పంటలో యంత్రంతో విత్తనాలను నాటడం వల్ల మాకు ఎంతో లాభంగా ఉంది. మనుషులతో విత్తనాలు ఎక్కువ నాటుతున్నాం. యంత్రంతో నాటితే విత్తనాలు తక్కువగా వాడుతున్నాం. యంత్రంతో నాటిన విత్తనాల మొక్కజొన్న పంటలో మేము అనుకున్నంతగా దిగుబడి వస్తుంది. నాకు ఎంతో లాభంగా ఉంటుంది.

ప్రతి కుటుంబాన్ని పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రేషన్ సరుకుల కోసం 65 ఏళ్లు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్‌పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మంగళవారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఎఫ్ పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 ఏళ్లు పైబడిన వారు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు అని, వారికి ఇంటి వద్దనే ఎఫ్‌పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు అని గ్రామాల్లో ప్రచారం చేయించాలని కలెక్టర్ తహశీల్దార్ లను ఆదేశించారు. సెక్రటేరియట్ సిబ్బందితో చెప్పించాలన్నారు. ఉదయం 8 గంటలకు ఎఫ్‌పి షాపులను తప్పనిసరిగా ఓపెన్ చేయించాలని, తద్వారా పనులకు వెళ్ళే వారు ఉదయమే వచ్చి సరుకులు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కార్డుదారులకు రేషన్ సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. సరుకుల పంపిణీలో కర్నూలు డివిజన్ వెనుకబడి ఉందని, పురోగతి చూపించాలని కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు. మండలాల వారీగా ఓర్వకల్, మద్దికెర, ఆదోని, కర్నూలు అర్బన్, సి.బెళగల్, కృష్ణగిరి మండలాలు సరుకుల పంపిణీలో వెనుకబడి ఉన్నాయని, వేగవంతంగా పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. మద్దికెర మండలంలో సరుకుల పంపిణీ లో పూర్తిగా వెనుకబడి ఉండడంపై సిఎస్ డిటికి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహశీల్దార్లు రేషన్ షాపులు తిరిగి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ఒకరిని సచివాలయానికి ఒక నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి 5 రోజులు తహశీల్దార్లు ప్రతి రోజు ఎఫ్‌పి డీలర్లతో సమీక్ష చేయాలని సూచించారు. ఫిర్యాదులు వస్తే డీలర్ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు 65 ఏళ్లు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి సరుకుల పంపిణీ పూర్తిచేయాలన్నారు.

సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై, గోడలపై, పోస్టర్లు, బ్యానర్లు అతికించినా, రాతలు రాసినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని నగర పాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మరోసారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, ప్రైవేట్ సంస్థల, సినిమా పోస్టర్లు అతికించడం, రాతలు రాయడం కారణంగా లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పాడు అవుతుందని, రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి, నగర సుందరీ కరణకు పాడు చేస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సిఆర్‌నెం. 78 ప్రకారం భారీ జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేషన్ పంపిణీలో రాష్ట్రంలో ప్రథమస్థానం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: రేషన్ సరుకుల పంపిణీలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. జూన్ రెండో తేదీ నాటికి ఎఫ్‌పి షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసి రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఎండియూ రేషన్ వాహనాల ద్వారా ఏప్రిల్ నెలలో రెండో తేదీ నాటికి 1,10,574 మందికి, మే నెలలో రెండో తేదీ నాటికి 1,29,218 కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయగా, ఈ నెలలో రేషన్ షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈ నెలలో రెట్టింపు కార్డుదారులకు ఎఫ్‌పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.

టీబీ నిర్మూలనకు సహకరించాలి

విశాలాంధ్రు- హెరాళగుంద: టీబి నిర్మూలనకు అందరూ సహకరించాలని వైద్యాధికారి డాక్టర్ బిందు మాధవి విజ్ఞప్తి చేశారు. టీబి ఈ వ్యాధి నిర్మూలన చర్యలో భాగంగా మంగళవారం ఆదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ బిందు మాధవి మాట్లాడుతూ టిబి అంటువ్యాధిని దీనివల్ల ప్రజలు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. టీవీ వ్యాధి పట్ల ఎవరు భయపడవద్దని టిబి వ్యాధి సోకితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు చేరితే వెంటనే వైద్య చికిత్స చేసి ఉచితంగా మందులు అందిస్తామని అన్నారు. టీబి సోకినవారికి గళ్ళ పరీక్ష చేసి వైద్యులు వైద్య చికిత్స అందిస్తారని వ్యాధి అంటువ్యాధి అయినందువల్ల ఇతరులకు వ్యాధి సోకకుండా నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టీబీ నియంత్రణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని వాటిని ప్రజలు ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్వో చంద్రశేఖర్, ఏఎన్ఎంలు మంగమ్మ, జీవిత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 17 నుండి 20వ తేదీ వరకు రాయలసీమ విశ్వవిద్యాలయంలో యోగా

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : యోగాంధ్ర - 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాయలసీమ విశ్వ విద్యాలయంలో యోగా గురించి 4రోజుల వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు తెలిపారు. మంగళవారం ఆయన తన చాంబరులో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచరు విడుదల చేసి ఏ అనే అంశంపై రాయలసీమ యూని వర్సిటీ, నంద్యాలకు చెందిన రామా అకాడమీ ఆఫ్ యోగిక్ సైన్సెస్ వారి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు ఆయన తెలిపారు. విద్యావిషయకంగా, వ్యక్తిగత పురోభివృద్ధికి యోగా ఏ విధంగా ఉపకరిస్తుందో ఈ 4 రోజుల వర్క్షాపులో పాల్గొనడంద్వారా తెలుసుకో వచ్చన్నారు. నిపుణులైన శిక్షకులు ఈ వర్క్ షాపుకు హాజరై వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణను పూర్తి చేసుకున్న వారికి రాయలసీమ యూనివర్సిటీతో పాటు రామా అకాడమీ ఆఫ్ యోగిక్ సైన్సెస్ వారితరపున సర్టిఫికెట్ ప్రదానం చేస్తామన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి ఎంతో ఉపకరించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆచార్య బసవరావు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలకోసం యూనివర్సిటీ యోగా కోఆర్డినేటర్ డాక్టర్ బి. కవిత లేదా నంద్యాల యోగా కాన్షియస్నెస్ సెంటర్ ట్రస్టీ జి. దామోదర్ కుమార్ రెడ్డిలను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడు, యోగా కోఆర్డినేటర్ డాక్టర్ బి. కవిత, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజు పాల్గొన్నారు. అంతకుముందు మే 21 నుండి జూన్ 21వ తేదీవరకు కొనసాగనున్న యోగాంధ్ర - 2025 కార్యక్రమాల్లో భాగంగా వర్సిటీ సెంట్రల్ లైబ్రరీవద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.బసవరావు పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మానసిక ప్రశాంతతోపాటు శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. వర్సిటీ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్కుమార్ నాయుడు, చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.నరసింహులు, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్. భరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు, యోగా కోఆర్డినేటర్ డాక్టర్ బి.కవిత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.శివకిషోర్ తోపాటు వివిధ శాఖల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బరోసా రథం కొనసాగించాలి

విశాలాంధ్ర - కర్నూలు : రైతులకు పంటలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బరోసా రథం కొనసాగించాలని రైతు సంఘం నాయకులు కోరారు. మంగళవారం జేడీఏకు వరలక్ష్మీకి ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులు పంటలు పండిస్తూ వివిధ రకాల విత్తనాలతో, మందులతో, ప్రకృతి వైపరిత్యాలతో సతమతమవుతున్నారన్నారు. ఇలాంటి విషయాలలో ప్రభుత్వం వారు వ్యవసాయ శాఖ వారు రాష్ట్రం లోని ప్రజలకు అవగాహన కల్పించడానికి రైతు భరోసా రథంను ఏర్పాటు చేశారు. ఆ బస్సు ఉమ్మడి జిల్లాకు వచ్చి సుమారు సంవత్సరం పాటు అయిందిని ఈ బస్సు రైతుల దగ్గరికి తీసుకెళ్లి, ఈ బస్సు ద్వారా విత్తన శుద్ధి, విత్తనం విత్తుకోవడం, మందులు వాడుకోడంలో, మెలకువలు, వివిధ రకాల వాణిజ్య పంటలకు గురించి అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న టేకూరు చిదంబరం, రుక్మాన్ పాల్గొన్నారు.

ఘనంగా 16 రోజుల పండగ

విశాలాంధ్ర- పాణ్యం: ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు రాజ గోపుర కలశ కుంబాభిషేకం పురస్కరించుకొని ఆలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు నారాయణ శర్మ,సురేష్ శర్మ,రోహిత్ శర్మ,శివ స్వామి అర్చక బృందం 16 రోజుల పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు.ప్రాతః కాలంన స్వామి వారికి అభిషేకములు అర్చనలు విశేష పూజలు నిర్వహించి కలశములకు పుణ్యవచము అంకురార్పణ హెూమము పూజలు నిర్వహించారు. అనంతరం ఆజనేని భక్తులందరికీ అన్న ప్రసాదన్న చేశారు కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, గ్రామ పెద్దలు సుబ్బారెడ్డి,ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల అక్రమ కలెక్షన్లు కనిపించడం లేదా..

విశాలాంధ్ర - నందవరం: వైసీపీ 5 ఏళ్ల పాలనలో వైసీపీ నాయకులు ఎంతమందికి అక్రమ కలెక్షన్లు ఇచ్చారో కనిపించడం లేదా అని టిడిపి క్లస్టర్ ఇన్ చార్జులు కాశీంవలి, ధర్మపురం గోపాల్ అన్నారు. బుధవారం వారు నాగలదిన్నె ఎత్తిపోతల పథకం సందర్శించి, మాట్లాడుతూ కొన్ని పత్రికలలో అక్రమ కనెక్షన్లు వేసుకున్నారని రాయడం జరిగిందని, అయితే తమ పార్టీ నాయకులు ఎక్కడ అక్రమ కనెక్షన్లు ఇవ్వలేదని, కొంతమంది రైతులు స్వతహాగా పైపు లైన్లు వేసుకోవడం జరిగిందన్నారు. విషయం తెలిసిన వెంటనే నాగలదిన్నె ఎత్తిపోతల పథకముకు వేసిన కనెక్షనన్లు పూర్తిగా తొలగించడం జరిగిందని, అది తెలుసుకోకుండా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే, టిడిపి నాయకులుపై అసత్య ఆరోపణ చేయడం సిగ్గుచేటన్నారు. ఇష్టానుసారంగా వైసీపీ నాయకులు 70 ఎకరాలకు అక్రమంగా కలెక్షన్లు ఇచ్చారన్నారు. ఎల్లప్పుడు మా ఎమ్మెల్యే రైతుల పక్షాన ఉంటారని, రైతులకు అన్యాయం క్షమించరని, ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకుంటే మంచిదని, లేదంటే మీరు ఇచ్చిన అక్రమ కలెక్షన్లపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు ఈరన్న, బ్రహ్మానంద రెడ్డి, సుధీర్, అది శేషు, సత్య రెడ్డి, సామెల్, కిషోర్, జనసేన మండలా ధ్యక్షుడు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

గాలివంపుకు చుట్టూ ఫెన్సింగ్ : అక్రమంగా కనెక్షన్ తీసుకొనే ప్రయత్నించిన చేసిన రైతుల పైపు లైన్, గాలిపంపుకు మధ్య సిమెంటు ఫెన్సింగ్ చేయించడం జరిందని, ఎప్పటికి అక్రమంగా కనెక్షన్ తీసుకోకుండా తగిని చర్యలు తీసుకున్నామని నాగలదిన్నె ఎత్తిపోతల పథకం ఇన్చార్జ్ బోటు వీరేష్ తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో ఎక్కడపడితే అక్కడ పైపులకు రంధ్రాలు పెట్టి పైపులను నాశనం చేశారని, వాటిని రిపేర్ చేయించుకుంటూ వస్తున్నామన్నారు.

బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర - దేవనకొండ : ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ వారి కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాద్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్నేళ్ల నుంచి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బాసటగా, చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వ డిఎన్‌టి వసతి గృహం ఉండేదని అన్నారు. ఈ వసతి గృహంలో వందలాదిమంది విద్యార్థులు లబ్ధి పొంది నేడు ఉన్నతమైన స్థాయిలో ఉండడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో వసతిగృహం లేనందువల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. దీంతో మండలంలో విద్యా ప్రమాణ స్థాయిలు తీవ్రంగా దిగజారిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్న సంక్షేమ శాఖ అధికారులు స్పందిం చాలన్నారు. ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, భరత్, ఈశ్వర్, అనిల్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు నరేష్ ఉన్నారు.

రేపు ఆదోని కూరగాయల మార్కెట్ వేలం

విశాలాంధ్ర - ఆదోని: ఆదోని పురపాలక సంఘం పరిధిలోని ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్లో వేలం పాటలు ఈనెల 5వ తేదీన అనగా గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్లో సుంకం వసూలు చేసేందుకు గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ భవనంలో బహిరంగంగా వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని, వేలంపాటల్లో పాల్గొనే గుత్తేదారులు పురపాలక సంఘం నిబంధనలకు అనుగుణంగా నడుచుకొని ధరావత్తులు చెల్లించి వేలం పాటల్లో ఆసక్తిగల గుత్తేదారులు పాల్గొనవచ్చని సూచించారు. వేలం పాటలో పాల్గొన్నదలిచిన గుత్తేదారులు పురపాలక సంఘంలో రెవెన్యూ అధికారిని కలిసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చనీ తెలిపారు. మార్చి 28వ తేదీన నిర్వహించిన బహిరంగ వేలం పాటల్లో పాటదారులు హాజరు కాకపోవడంతో వేలాలను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

టీడీపీ, వైసీపీ శ్రేణులు మధ్య తోపుసలాట

విశాలాంధ్ర- మంత్రాలయం: నియోజకవర్గంలోని కోసిగి మండ లంలో టీడీపీ, వైసీపీ శ్రేణులు మధ్య తోపు లాట జరిగింది. పోలీ సుల వివరాల మేరకు.. టిడిపి నాయకుడు తాయన్న కుమారుడి పెళ్లి ఊరేగింపులో భాగంగా రాత్రి ఊరే గింపు చేస్తుండగా టీడీపీ వారు పాటలు పెట్టారు. దీంతో వైసిపి శ్రేణులు పలువురిని ఇబ్బంది పెట్టి, గాయపరచడంతోపాటు మహిళల అభరణాలు లాక్కొన్నారని, బాధిత మహిళల ఫిర్యాదు మేరకు 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హనుమంత రెడ్డి తెలిపారు.

అభివృద్ధి కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీ అభివృద్ధి కోసం కృషి చేస్తా పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత్ర రెడ్డి డా.బీఆర్ అంబేద్కర్ ఐఐటీ మెడికల్ అకాడమీ అభివృద్ధి కోసం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఎనలేని కృషి చేశారు. అకాడమీని స్వయంగా సందర్శించిన సందర్భంగా భౌతిక వసతుల కొరతను గమనించి, విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణ మరమ్మతుల కొరకు సి ఎస్ ఆరు నిధుల నుండి కర్నూలు కలెక్టర్ ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌరు చరిత రెడ్డిని, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వెంకటరెడ్డిని కలిసి మంగళవారం ఐఐటీ మెడికల్ అకాడమీ తరఫున డిసిఏ డా.ఐ.శ్రీదేవి డైరెక్టర్ బి.ఉమా మహేశ్వరప్ప అధ్యాపకులు జి.చంద్రశేఖర్, బి.వెంకటేశ్వర్లు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు మరమ్మతు చెయ్యండి

విశాలాంధ్ర - హెరాళగుంద : ధనాపురం నుండి వయా హెబ్బటం, హెరాలాగుంద రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని ఆదోని ఆసుపత్రి సలహా కమిటీ మాజీ సభ్యుడు నసిరుద్దీన్ పటేల్ డిమాండ్ చేశారు. రోడ్డు గుంతల మయంగా, అధ్వానంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆరోపించారు. ప్రధా నంగా ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గా దర్శనం కోసం వచ్చి భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అన్నారు. భక్తులు కుటుంబ సమేతంగా నానా అవస్థలు పడుతూ వాహనాలు ప్రయాణిస్తూ దర్గాలకు చేరుకొని దర్శనం పొందుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మకు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నా రని వాపోయారు. కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి వేసి ప్రజల రాకపోకలకు మంచి చేశామని చెప్తుంటే ఈ రోడ్డు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖామంత్రి ఉన్నప్పటికీ రోడ్డు మరవద్దు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉన్నదన్నారు. రోడ్డు అద్వానంగా ఉండడంవల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని ప్రజల రాకపోకలకు అడ్డంకిగా మారిందని అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బీ అధికారులు శ్రద్ధ వహించి వెంటనే రోడ్డు మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాఘవేంద్ర స్వామి మఠానికి రూ.2 లక్షల విరాళం

విశాలాంధ్ర - మంత్రాలయం. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి నిత్య అన్నదానానికై బెంగళూరుకు చెందిన రవి రంగ అనే భక్తుడు మంగళవారం విరాళం అందించారు. రూ. 2 లక్షల చెక్కును శ్రీ రాఘవేంద్ర స్వామి శ్రీ మఠానికి అందజేశారు. అనంతరం భక్తుడికి శ్రీ మఠం పీఠాధిపతులు శేష వస్త్ర ఫల పుష్పం మంత్రాక్షలు ఇచ్చి ఆశీర్వదించారు. రాఘవేంద్ర స్వామి వారికి విరాళం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని భక్తుడు ఆనందం వ్యక్తం చేశాడు.

ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి ఆధ్వర్యంలో నేత్రదానం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణం బొంతల వీధికి చెందిన మారెం శ్రీదేవి అనే అవివాహిత ఆమె మరణా నంతరం ఆమె కోరిక మేరకు వారి అన్న మారెం రమేష్ బాబు నేత్రదానం చేయాలనే ఉద్దేశంతో ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణింద్ర, చైర్మన్ విష్ణు గాయత్రికి తెలపడంతో వారు వెంటనే స్పందించి ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి గౌరవాధ్యక్షుడు బాపూజీ నాయక్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఐబ్యాంకు వారికి తెలియపరిచి నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణీంద్ర మాట్లాడుతూ మరణిం చిన తర్వాత వారి నేత్రాలు మట్టిలో కలిసిపోయే దాని కంటే నేత్రదానం చేయడం మంచిదన్నారు. దాదాపు ఇప్పటికే 65 మందికి పైగా అంధులకు చూపు వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భ్రమరాంబ, ప్రభాకర్, ఈ బ్లడ్ కోఆర్డినేటర్ కిషోర్, రమేష్ బాబు, అనిల్, సుధాకర్, సులోచన, ప్రదీప్, శైలజ, రెడ్ క్రాస్ టెక్నీషియన్స్ నాగన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మహిళ మృతి

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో గుండెపోటుతో మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోగోలు గ్రామానికి చెందిన గొల్ల అయ్యమ్మ (60), భర్త పేరు గొల్ల అయ్య స్వామి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు సోమవారం రాత్రి కొంచెం గుండె నొప్పి ఉందని కుటుంబ సభ్యులకు తెలిపిందని సమాచారం, మంగళవారం ఉదయం వెల్దుర్తి స్థానిక పాత బస్టాండ్లో కర్నూల్ హాస్పిటల్కు బస్సు కోసం వేచి ఉన్న గొల్ల అయ్యమ్మ హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిసింది. స్థానిక వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా డాక్టర్లు చనిపోయినట్లు నిర్ధారించారు.

ఆధునిక విత్తు
శ్రమ తక్కువ దిగుబడి ఎక్కువ

విశాలాంధ్ర - రుద్రవరం: ఆధునిక పరిజ్ఞానంలో నేడు అనేక రంగాలు ఎంతో అభివృద్ధి చెందడం మనం చూస్తున్నాం. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో కూడా రైతులు ఆధునిక పరిజ్ఞానం వైపు చూస్తూ ముందుకెళ్లడం జరుగుతుంది. ఇప్పటికే వ్యవసాయంలో రైతులు యంత్రాల సహాయంతో వ్యవసాయం చేస్తున్నారు. శ్రమ తక్కువతో పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు ఇవాళ మొక్కజొన్న పంటలో రైతులు యంత్రాల సహాయంతో విత్తనాలను నాటుతున్నారు. మండలంలోని అప్పనపల్లి గ్రామంలో ఎంతోమంది రైతులు ఆధునిక యంత్రంతో మొక్కజొన్న విత్తనాలను నాటారు. గ్రామంలో ఇప్పటికే దాదాపు 25 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలను నాటారు. వ్యవసాయంలో సీడర్ అనే యంత్రంలో మొక్కజొన్న విత్తనాలను పోసి ఒకే ఒక వ్యక్తి కూలీల సహాయం లేకుండానే విత్తడం జరుగుతుంది. ఈ యంత్రానికి వెయ్యి రూపాయలు బాడుగను చెల్లించి రోజుకు రెండు ఎకరాలలో విత్తనాలను సాల్ల వెంట చక్కగా నాటుతున్నారు. ఒక ఎకరాకు మనుషలతో నాలుగు ప్యాకెట్ల విత్తనాలను నాటాల్సి ఉండగా మిషన్ సహాయంతో ఒక ఎకరాకు కేవలం రెండు ప్యాకెట్లు పైగా మాత్రమే వాడుతున్నారు. యంత్రం సహాయంతో అయితే విత్తు చక్కగా ఉంటుంది. మనుషలతో విత్తనాలను నాటితే నాసిరకంగాను, దిగుబడి తక్కువగా ఉంటుందని అదే యంత్రంతో విత్తనాలను నాటుకుంటే పంటలో దిగుబడి కూడా పెరుగుతుందని రైతులు తెలుపుతున్నారు.

యంత్రంతో నాటడం మాకు ఎంతో లాభసాటి - వెంకటసుబ్బయ్య, అప్పనపల్లి గ్రామ రైతు : మొక్కజొన్న పంటలో యంత్రంతో విత్తనాలను నాటడం వల్ల మాకు ఎంతో లాభంగా ఉంది. మనుషలతో విత్తనాలు ఎక్కువ నాటుతున్నాం. యంత్రంతో నాటితే విత్తనాలు తక్కువగా వాడుతున్నాం. యంత్రంతో నాటిన విత్తనాల మొక్కజొన్న పంటలో మేము అనుకున్నంతగా దిగుబడి వస్తుంది. నాకు ఎంతో లాభంగా ఉంటుంది.